నమస్తే తెలంగాణ

యాదాద్రి

భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 28^0
కనిష్ఠం 16^0

ఆదివారం 7, జనవరి 2018 | ntnews.com ntyadadri.com | పేజీలు : 16



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

వర్ణశోభితం



- సోమేశ్వరుడి ఆలయ ప్రాంగణంలో రంగవల్లులు
- 'నమస్తే తెలంగాణ', పచ్చలకట్ట సోమేశ్వరాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు తరలివచ్చిన మహిళలు, యువతులు
- ప్రజల ఉద్యమ గొంతుక నమస్తే తెలంగాణ
- ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్
- సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- 'నమస్తే తెలంగాణ' పాత్ర ప్రశంసనీయం
- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు, యువతులు



వివరాలు 8,9,16లో..

నమస్తే తెలంగాణ దినపత్రిక, శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ సౌజన్యంతో భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన రంగవల్లుల సంబురం అంబరాన్నంటింది. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అబ్కారీ శాఖ అధికారి కృష్ణప్రియ ఈ పోటీలను ప్రారంభించారు. తెలంగాణ ప్రజల ఉద్యమ గొంతుక నమస్తే తెలంగాణ అని ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు పోటీలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సమాజ చైతన్యంలో నమస్తే తెలంగాణ నిర్వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. మొదటి బహుమతి డి.రాధిక, రెండో బహుమతి సీహెచ్.గీత, మూడో బహుమతి సుమలత గెలుపొందారు.

-యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ



మొదటి బహుమతి పొందిన బి.రాధికకు రూ. 5000 నగదు అందజేస్తున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



ఆలేరులో మాట్లాడుతున్న రాచకొండ సీపీ మహేశ్‌భగవత్

నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, భువనగిరి ఎంపీ బూరనర్సయ్యగౌడ్
- పోలీసుల పనితీరు అభినందనీయం: రాచకొండ సీపీ మహేశ్‌భగవత్

3

పనులను వేగవంతం చేయండి

- యాదాద్రి విస్తరణ పనులను పరిశీలించిన సీఎంవో కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచన



యాదాద్రి కొండపై జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న సీఎంవో కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు

7

రానున్న రోజుల్లో ఐటీరంగానికి ఉజ్వల భవిష్యత్

చౌటుప్పల్ రూరల్ : రానున్న రోజుల్లో ఐటీ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉన్నదని జేఎన్‌టీయూ చీఫ్ ఎగ్జామినర్ కామాక్షిప్రసాద్ అన్నారు. శనివారం మండలపరిధిలోని దండు మల్కాపురం అశోకా కళాశాలలో భవిష్యత్‌లో ఐటీ రంగం ప్రాముఖ్యత, ఉపాధి అవకాశాలపై జాతీయస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 40 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైన మాట్లాడుతూ కాలనుగుణంగా ఐటీ రంగం విస్తరిస్తున్నదన్నారు. ఈ పోటీతత్వాన్ని తట్టుకోవడానికి విద్యార్థులు నైపుణ్యత పెంపొందించుకోవాలన్నారు.అదేవిధంగా కళాశాలలు కూడా వివిధ కంపేనీల ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉద్యోగానికి సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం మిషన్‌టెక్నాలజీ, రొబొటిక్ ఇంజినీరింగ్ రంగాలకు మంచి ప్రాధాన్యత ఉన్నదన్నారు. కార్యక్రమంలో బెంగుళూర్ అస్సన్చ్యూర్ ఐటీ కంపెని వీపీ మాధన్‌కుమార్ శ్రీనివాసన్, టీమ్‌లీడర్ గురుప్రసాద్, కళాశాల డైరెక్టర్ హరీశ్, జాయింట్ సెక్రటరీ నాగర్జున, ప్రిన్సిపాల్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఐటీపై శిక్షణ ఇస్తున్న మాధన్‌కుమార్ శ్రీనివాసన్

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

వలిగొండ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని లోతుకుంట గ్రామానికి చెందిన మహేశ్ కుమారుడు ఉదయ్‌కుమార్ చికిత్స నిమిత్తం సీఎంఆర్‌వై కింద రూ.75,000 మంజూరయ్యాయి. ఆ చెక్కును హైదారాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మహేశ్‌కు శనివారం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.


మహేశ్‌కు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

విద్యుదాఘాతంతో గేదె మృతి


మృతిచెందిన గేదే వద్ద రోధిస్తున్న రైతు సత్తయ్య

ఆలేరు రూరల్ : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రైతు ఆల్ల సత్తయ్య మధ్యాహ్నం తన వ్యవసాయ భావి వద్ద, గేదెలను మేపుతుండగా ఓ గేదే పక్కనే ఉన్న స్తంభం దగ్గర మేస్తుండగా, గేదే కొమ్ములు స్తంభానికి ఉన్న స్టేవైర్‌కు తగలడంతో విద్యుదాఘాతంకు గురై మృతి చెందింది. గేదే విలువ సుమారు రూ.40 వేలు ఉంటదని బాధిత రైతు వాపోయాడు.

గ్రామ అభివృద్ధి పనుల పరిశీలన

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న గ్రామపంచాయతీ భవన పనులు, సీసీరోడ్డు పనులను శనివారం ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సందర్శించి, పరిశీలించారు. పనులు త్వరగా జరగాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామానికి చెందిన వేలిముద్రలు పడని వృద్ధులు తమకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వడం లేదని ఎమ్మెల్సీకి విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్సీ కలెక్టర్ అనితారామచంద్రన్‌తో ఫోన్‌లో మాట్లాడి, వృద్ధుల సమస్యల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, ఎంపీటీసీ వడ్డేపల్లి గోపమ్మ, రామలింగేశ్వర కమిటీ చైర్మన్ రాములు సాగర్, నాయకులు పాశం కృష్ణాయదవ్, రాచకొండ రవి, తెలంగాణ భిక్షం, సతీశ్‌కుమార్, పాండురంగా నాయక్, చిలువేరు శ్రీను, బుగ్గరాములు, అందెయాదయ్య, విద్యాకర్, నర్సింహానాయక్ తదితరులు పాల్గొన్నారు.


గ్రామపంచాయతీ భవన నిర్మాణపనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

భూ రికార్డుల ప్రక్షాళ నను త్వరగా పూర్తి చేయాలి

మోటకొండూర్ : భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు పూర్తి కాగా ఇంకా పెండింగ్‌లో ఉన్న రికార్డుల సవరణ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి రావుల మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులు, ఆన్‌లైన్ సరళీకరణ పనులను పరిశీలించారు. భూ రికార్డుల ఆన్‌లైన్ సరళీకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులను సూచించారు. ఈ క్రమంలో పలు రికార్డులను పరిశీలించి, రైతులు పంపిణీ చేస్తున్న 1 (బీ) ఫారాల వివరాలకు సంబంధించిన రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి రైతులకు భూ సమస్యలు రాకుండా చూడాలని, రైతులకు ఇవ్వాల్సిన 1(బీ) ఫారాల్లో తప్పులు సరిచేసి ఇబ్బందులను అరికట్టాన్నారు. ఇప్పటి వరకు అందించిన 1(బీ) ఫారాలు రైతు ఖాతాలు, భూ విస్తీర్ణం, సర్వే నెంబర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరళీకరణ ప్రక్రియలో ఏలాంటి దోషాలు ఉండకుండా సరిచూసుకోవాలన్నారు. మరేదైన పరిష్కారం కాని సమస్యలు ఉంటే పై అధికారులను సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ సత్యానారాయణ, సురేశ్, అరిగే యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రాము, వీఆర్‌వోలు శ్రీనివాస్, యాదగిరి, అహ్మద్, పాషా, ఐలయ్య, పరమేశ్, గుర్రాల బాలకృష్ణ ఉన్నారు.


రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి రావుల మహేందర్‌రెడ్డి

షాట్ సర్క్యూట్‌తో గడ్డి వాము దగ్ధం


షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైన గడ్డివాము

తుర్కపల్లి : మండలంలోని మల్కాపూర్ గ్రామంలో శనివారం షాట్ సర్క్యూట్‌తో గడ్డి వాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన కనకుంట్ల స్వామికి చెందిన 200 మోపుల గడ్డి ప్రశుగ్రాసం కోసం నిల్వ ఉంచగా ప్రక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లో మంటలు చెలరేగి గడ్డి అంటుకొని కాలి బూడదైంది. దీంతో రూ. 20 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

సంగెం పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన

వలిగొండ : మండలంలోని సంగెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజ్ఞాన ప్రదర్శనను సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కాసుల కృష్ణగౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో మేథోసంపత్తి పెరుగుతుందన్నారు. విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమానికి సహకరించిన జీఈ సంస్థకు అభినందనలు తెలిపారు. వలిగొండ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన ప్రథమ బహుమతికి ఎంపికైంది. కార్యక్రమంలో ఎంఈవో విజయ్‌రావు, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, జీఈ సంస్థ ప్రతినిధులు మురళి, ప్రియాంక, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిర్మల, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విజ్ఞాన ప్రదర్శనలో గెలుపొందిన వలిగొండ విద్యార్థులు

వడ్డెరులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

వలిగొండ : వడ్డెరులకు రాజకీయాల్లో ప్రాతినిధ్యం కల్పించాలని వడ్డెర అఖిల భారత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివరాత్రి దానయ్య అన్నారు. మండల కేంద్రంలో ఈ నెల 20న యాదగిరిగుట్టలో నిర్వహించే వడ్డెర మహాసభను జయప్రదం చేయాలని శనివారం ప్రచారం నిర్వహించారు. మహా సభకు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బెలిదె నర్సింహ, గుర్రం కుమారస్వామి, ఉప్పలయ్య, గణేశ్, భిక్షపతి, పాలకుంట్ల భాస్కర్, వెంకటేశ్, రాములు, మహేశ్, సారయ్య, దుర్గయ్య, రాజు, శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

వలిగొండ : వలిగొండ– చిట్యాల రహదారిపై నాగారం సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గొల్నెపల్లికి చెందిన చేగూరి మహేశ్ తన బైక్‌పై వలిగొండ కు వస్తుండగా భువనగిరి నుంచి చిట్యాల వైపు వెళ్తున్న లారీ నాగారం సమీపంలో బైక్‌ను ఢీకొట్టింది. దీంతో మహేశ్‌కు తీవ్ర గాయాలయ్యా యి. చికిత్స నిమిత్తం స్థానిక ప్రైవేటు దవాఖానాకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదారాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు.

ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి

బీబీనగర్ : రంగాపురంలోని నిమ్స్ దవాఖాన వద్ద ఎంపీ నిధులతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను తీర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిమ్స్ దవాఖాన వద్ద బస్‌షెల్టర్ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బస్‌షెల్టర్ ఏర్పాటు చేశామన్నారు. దవాఖాన వద్ద అన్ని డిపోలకు చెందిన బస్సులను నిలిపే విధంగా అధికారులతో మాట్లాడతామన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, గాదె నరేందర్‌రెడ్డి, చెంగల వెంకట కిషన్‌రావు, వంగాల వెంకన్నగౌడ్, ఎంపీపీ గోళి ప్రణీతా పింగల్‌రెడ్డి, జడ్పీటీసీ బస్వయ్య, ఎంపీడీవో శ్రీవాణి, పీఏసీఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ లింగయ్యగౌడ్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్, పంజాల సతీశ్‌గౌడ్, సర్పంచ్‌లు స్వరూప రామాంజనేయులుగౌడ్, అంజయ్యగౌడ్, ఇస్తారి, ఎంపీటీసీలు వెంకటేశ్‌గౌడ్, బాలరాజు, రవికుమార్, ఎఎంసీ డైరెక్టర్ బాలరాజుగౌడ్, టోల్ ప్లాజా జీఎం తేజోనిధి, ఉపసర్పంచ్‌లు అక్బర్, మహిపాల్‌రెడ్డి, పీఆర్ ఏఈ శివప్రసాద్, నాయకులు శేఖర్‌రెడ్డి, రామాంజనేయులుగౌడ్, అశోక్, లింగారెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బస్‌షెల్టర్‌ను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బూరనర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ మల్లారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధిలోని జూలూరు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను చైర్మన్ పక్కీరు మల్లారెడ్డి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిలువేరు పర్వతాలు, డైరెకర్లు పులమోని బస్వయ్య, దాసరి కళమ్మ, యాకరి యాదగిరి, కందాడి రాంరెడ్డి, రమావత్ కిషన్, మోటె బుచ్చయ్య, బానాల ఎల్లారెడ్డి, చిల్లర బక్కయ్య, దుర్గం బుచ్చయ్య, గూగూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, సీఈవో నేదురు శేఖర్‌రెడ్డి, సిబ్బంది ఐతరాజు కిరణ్, బస్వయ్య పాల్గొన్నారు.

సిల్క్‌యారన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి సిల్క్ యారన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండు పరమేశ్, ఉపాధ్యక్షుడిగా ఇంజమూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సూరపల్లి రవీందర్, కోశాధికారిగా కూరపాటి స్వామిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు తడక వెంకటేశం, పోచంపల్లి చేనేత టై అండ్ ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు తడక రమేశ్, పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ చిట్టిప్రోలు శ్రీనివాస్, భోగ విష్ణు, బడుగు చండికేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గ్రామాల్లో బలోపేతం చేయాలి

ఆత్మకూరు(ఎం) : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ బీజేపీ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బొబ్బల ఇంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు బండారు సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ అర్హులైన దళితులందరికీ 3 ఎకరాల భూమి పంపిణీ చేయడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని చిన్నాపురం ఎక్స్‌రోడ్డు నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ఉన్న బై పాస్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలోనియోజకవర్గం అధ్యక్షుడు కాశీనాథ్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్, స్వామి, వెంకటయ్య, సాగర్, వాసు, వెంకయ్య, నరేశ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ

ఎంపీ బూర నర్సయ్యగౌడ్

నేరరహిత జిల్లాగా యాదాద్రి భువనగిరి - సీపీ మహేశ్‌భగవత్

సీసీ కెమెరాలకు రూ.40 లక్షల విరాళం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్

భువనగిరిఅర్బన్: దేశంలో ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, సీపీ మహేశ్‌భగవత్‌తో కలిసి సాయి కన్‌వేన్షన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ కోతలతో వ్యాపార సంస్థలు తగ్గుతాయని, మావోయిస్టుల ప్రాభల్యం అధికమైవుతుందని, రాష్ట్రంలో ఉంటున్న ఇతర రాష్ట్రాల ప్రజలపై దాడులు జరుగుతాయని రాష్ట్ర వ్యతిరేకులు కల్పించిన అపోహలు రోజురోజుకు దూరమవుతున్నాయన్నారు. యునైటెడ్ ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రతి కుటుంబ యాజమాని రూ.60 చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు రూ.5లక్షల బీమా అందజేస్తుందన్నారు.

మండలంలో సీసీ కెమెరాల ఏర్పాటు విరాళాలు

సీసీ కెమెరాలకు విరాళంగా భువనగిరి ఎంపీ నిధుల నుంచి బూర నర్సయ్యగౌడ్ రూ.10లక్షలు, భువనగిరి నియోజకవర్గ నిధుల నుంచి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి రూ.10లక్షలు, శాసనమండలి నిధుల నుంచి ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి రూ.5లక్షలను అందజేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.40లక్షలు విరాళాలు అందజేసిన వ్యాపార సంస్థల యాజమాన్యాలను సన్మానించారు. డీసీపీ రామచంద్రారెడ్డి, ఏసీపీ జితేందర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ రషీద్, సీఐ మాదాసు శంకర్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ సుర్వి లావణ్య, ఏఎంసీ చైర్మన్ పంతులునాయక్, పీఏసీఎస్ చెర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడి పాల్గొన్నారు.



సీపీ మహేశ్ భగవత్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, ఎంపీ బూర,ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

ఆలేరు రూరల్: సీసీ కెమెరాల ఏర్పాటులో ఆలేరు మండలం జిల్లాలోనే ముందంజలో నిలవడం అభినందనీయమని ప్రభుత్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, భువనగిరి ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం ఆలేరులోని రక్షక భట నిలయంలో మండలంలోని 16 గ్రామపంచాయతీలకు సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తూ ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ప్రజలకు పారదర్శక పాలన అందిస్తూనే, పోలీసు శాఖను అన్ని రకాలుగా ఆధునీకరించారన్నారు. గతంలో పోలీసుస్టేషన్‌కు వస్తే దరఖాస్తు రాయడానికి తెల్లని కాగితాలు ఉండేవి కాదన్నారు. అలాంటి పోలీసుస్టేషన్‌లకు అధునాతన వాహనాలను అందించి ప్రోత్సహిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం అనుకున్నదానికంటే ఎక్కువ మొత్తంలో విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర పోలీసులు అభినందనీయులన్నారు. ఉమ్మడి జిల్లాల ఎస్పీగా పనిచేసిన మహేశ్‌భగవత్, రాచకొండ కమిషనర్‌గా రావడం అదృష్టం అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో జిల్లాలోనే మొదటి స్థానం నిలిపిన ఆలేరు ఎస్సై ఎం.నర్సింహులు అభినందనీయులన్నారు. రాచకొండ పోలీసు కమిషనర్ మహేశ్ భగవత్ మాట్లాడుతూ నేరాలను అదుపుచేస్తూ ముందుకు సాగుతున్న రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పోలీసులు అభినందనీయమన్నారు. రాచకొండ పరిధిలో 11లక్షల మంది ప్రజలుండగా, 3వేల మంది పోలీసులతో నేరాలను జరగకుండా అరికడుతున్నామన్నారు. జిల్లాలో 17 పోలీసుస్టేషన్‌లుండగా వాటి పరిధిలోని 16 పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఆలేరు మొదటి స్థానంలో, బీబీనగర్ రెండోస్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఆలేరు జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.20వేలను అందజేశారు. ఆర్థికంగా సహకరించిన పలువురిని ఈ సందర్భంగా సత్కరించారు. భువనగిరి ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, యాదాద్రి డీసీపీ రామచంద్రారెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాసాచార్యులు, యాదగిరిగుట్ట సీఐ అంజనేయులు, ఎస్సైలు ఎం.నర్సింహులు, వెంకటేశ్, అశోక్ కుమార్, జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్, వ్యాఖ్యాత పోరెడ్డి రంగయ్య, ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు,సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

నేర రహిత జిల్లాగా యాదాద్రి భువనగిరి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో జిల్లా నేర రహిత జిల్లాగా మారుతుంది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పోలీసుల నిఘా పెరుగుతుం ది. ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం. పోలీసుల శాఖలో ఉన్న కొరతను సీసీ కెమెరాలు తీరుస్తున్నాయి. నేరరహిత పట్టణంగా మార్చేందుకు కృషి చేస్తున్న వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రవేశపెడుతున్న నేను సైతం కార్యక్రమానికి ప్రజలు సహకరించి, ఇంటింటికి, లేఅవుట్‌లలో, వ్యాపారసంస్థల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

- సీపీ మహేశ్‌భగవత్

నియోజకవర్గంపై సీసీ నిఘా

నియోజక వర్గంలో సీసీ కెమెరాల నిఘాను పెంచేందుకు సహకరిస్తా. నియోజకవర్గం నేరరహిత నియోజకవర్గంగా ఇప్పుడిప్పుడే ఏర్పడుతుంది. ప్రజలు ప్రస్తుతం స్వేచ్ఛా గాలి పీల్చుతున్నారు. నియోజకవర్గంలోని ట్రాఫిక్ పోలీసులకు 2వేల హెల్మెట్లను ఉచితంగా అందజేశాం. తర్వలోనే వాహనదారులు, పోలీసులకు హెల్మెట్లను అందజేస్తాం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో దొంగతనాలు తగ్గుతాయి. దొంగతనాలకుపాల్పడే వ్యక్తులు సీసీ కెమెరాలతో దొరికిపోతామని దొంగతనాలను చేయడానికి భయపడి సమాజంలో మంచివ్యక్తిగా మారుతారు.

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్‌శాఖ భేష్

రాష్ట్రం ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్‌శాఖ భేష్ . రాష్ట్ర పోలీసులు భద్రత, నిఘా విషయంలో అంతర్జాతీయ పోలీసులతో పోటీపడి నిఘా, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకుంటున్నారు. నేరాలను అదుపుచేయడంలో రాష్ట్ర పోలీసులు ముందుంటున్నారు. వారికి నా అభినందనలు.

- ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

స్వచ్ఛ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్

తడి, పొడి చెత్త బుట్టలు సద్వినియోగంచేసుకోవాలి - ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి టౌన్ : స్వచ్ఛ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాదు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఓడీఎఫ్ పట్టణంగా భువనగిరి ఎంపికైందని గుర్తు చేసిన ఆయన అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ సర్వేక్షన్‌లో పట్టణం అత్యుత్తమ ర్యాంక్ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గృహాల వద్దే తడి, పొడి చెత్తలను వేరు చేయాలనే దృక్ఫథంతోనే పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వేల తడి, పొడి చెత్త డబ్బాలను ఉచితంగా అందజేశామన్నారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్ర నగరంగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. రాచకొండ సీపీ మహేశ్ భగవత్ మాట్లాడుతూ చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడే చెత్తను వారికి అందజేయాలన్నారు. కళాశాల ఆవరణలో మానవహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు స్వచ్ఛసర్వేక్షన్ 2018 ఆకృతిలో కూర్చోవడం అందర్ని ఆకట్టుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కా ర్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బర్రె మహాలక్ష్మీ రమేశ్, మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, బట్టుపల్లి అనూరాధ, పొలిశెట్టి అనిల్‌కుమార్, ఏవీ కిరణ్‌కుమార్, పిట్టల సునీత, ఎనబోయిన లలిత, ఫతేమహ్మద్, లయిఖ అహ్మాద్, రాచమల్ల రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, టీఆర్‌ఎస్ ప ట్టణ ప్రధానకార్యదర్శి నక్కల చిరంజీవియాదవ్, నా యకులు ఎనబోయిన జహంగీర్, సుర్వి శ్రీనివాస్, జనగాం పాండు, కంచనపల్లి నర్సింగరావు పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్‌ఎన్‌ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్‌ఎన్‌ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్



రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్‌ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధు కోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా

32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL
Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.
5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	15000	By Land	10000
Subscriptions	50000	By Building	40000
To Donations	10000	By Furniture	10000
To Legacies	5000	By Sports	5000
To Entrance	3000	material	6000
Fee	17000	By Sports	
To Life	5000	expenditure	4000
membership fee	500	By General	28000
To Sports		expenses and	
income		maintenance	
To Sundries		By Balance c/d	
To Sale of old			
newspapers	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General	1000	By Subscriptions	20000
expenses			
	6000	(15000+5000)	25000
To Sports			
expenditure	4000	By Donations	5000
		50%	
To Ground			1500
expenses and	500	To Legacies 50%	
maintenance			2500
		To Life	
To Sports	63500	membership	
material		fee50%	17000
depreciation			
		To Entrance fee	5000
5000X10/100		50%	
		By Sports	
To Surplus		income	500
		By Sundries	
	76500	By Sale of old	76500
		newspapers	

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
- All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.

2. **Safety**
- Damage due to the handling of goods to lessen this form of transport.

3. **Flexibility**
- Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
- Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.

2. **Limited carrying capacity**
- Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.

3. **Slow speed**
- Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.

4. **Rates**
- The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To	4000	By Salaries	3000
Subscriptions		By	
To	2080	Entertainment	1600
Entertainment	120	expenses	600
receipts		By General	2000
To Sale of old		expenses	1400
furniture		By Investments	600
(Book value :	3000	By Printing	600
200)		By Furniture	
To Donations		By Balance c/d	
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries	3500	By	5000
(3000+500)		Subscriptions	
To	1600	(4000+1000)	
Entertainment			2080
expenses		By	
		Entertainment	160
To General	600	receipts	
expenses		By Deficit	
To printing	1400		
To DEP on			
furniture	60		
(600X10/100)			
To loss of old	80		
furniture			
sold(200-120)			
	7240		7240

నీటి బొట్టు.. ఒడిసి పట్టు

- ప్రతిష్ఠాత్మకంగా వాటర్‌షెడ్ పథకం
- పనుల్లో ప్రజల భాగస్వామం
- ఈ పథకంతో గ్రామీణ జీవనోపాధులు మెరుగు
- మండలంలోని ఆరు గ్రామాల్లో వాటర్‌షెడ్ పనులు మంజూరు
- షార్పు సంస్థ ద్వారా పనులు

రాజాపేట : ప్రతి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచి, సాగుకు నోచుకోని బీడు భూముల యొక్క ఉత్పదకతను పెంపుతో పాటు పేద ప్రజల జీవనోపాధులను పెంపొందించే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వాటర్‌షెడ్ పథకంలో షార్పు సంస్థ ద్వారా రాజాపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పనులు కొనసాగనున్నాయి.

ఆరు గ్రామాల్లో వాటర్ షెడ్ పథకం..

ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ పథకంలో భాగంగా ప్రాజెక్టు బ్యాచ్ (2014-15) సంవత్సరం కింద రాజాపేట మండలంలోని ఆరు గ్రామాలకు వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ పథకం మంజూరయ్యింది. పాముకుంటలో 1320 హెక్టర్లు, సింగారం 908 హెక్టర్లు, జాల 834 హెక్టర్లు, కుర్రారం 442 హెక్టర్లు, బూర్గుపల్లి 269 హెక్టర్లు, పారుపల్లి 235 హెక్టర్ల భూముల్లో షార్పు సంస్థ ఆధ్వర్యంలో వాటర్‌షెడ్ పనులు కొనసాగనున్నాయి. ఈ ప్రాజెక్టు పనులు గ్రామాల్లో 5 సంవత్సరాల వరకు నిర్వహించనున్నారు.



వాటర్‌షెడ్ పథకంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

పనుల్లో ప్రజల భాగస్వామం..

గ్రామాల్లోని పేద ప్రజల జీవన స్థితిగతుల మెరుగు కోసం ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వాటర్‌షెడ్ పనులు పారదర్శకంగా కొనసాగడం కోసం ప్రజలను భాగస్వాముల చేస్తున్నారు. పనులపై గ్రామాల్లో కళా బృందంతో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనున్నారు. వాటర్‌షెడ్ పనుల నిర్వహణ కోసం గ్రామ సభ నిర్వహించి, ప్రజాప్రతినిధులు, వీవోలు, ఎస్సీ, ఎస్టీలను కలిపి కమిటీలు వేయనున్నారు. పథకానికి గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ కమిటీల ద్వారా గ్రామాల్లో చేపట్టే పనులను గుర్తించనున్నారు. జరుగనున్న పనులను రాష్ట్ర నోడల్ సహాయక సంస్థ, జిల్లా నోడల్ సహాయక సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థల పర్యవేక్షణలో కొనసాగనున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో వాటర్‌షెడ్ ముఖ్య ఉద్దేశంపై సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు.


గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సూచికలు

వాటర్‌షెడ్‌లో చేపట్టె పనులు..

- కురిసిన ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి, భూగర్భ జలాలు పెంచాలి.
- భూముల సంరక్షణ పనులు
- వ్యవసాయ ఉత్పదకత పెంపుదల పనులు
- ఆటవీ సంరక్షణ పనులు
- నిరుపేదల జీవనోపాధుల పెంపొందించడం
- వలసల నివారణ కోసం కూలీలకు పూర్తి స్థాయిలో పని కల్పించడం
- ఆన్‌లైన్ పద్ధతిలో చేసిన పనుల బిల్లులు చెల్లింపు.

పనులపై అవగాహన కల్పించాలి...



వాటర్‌షెడ్ పథకంలో చేపట్టే పనులపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. ప్రజలతో సత్సబంధాలు పెంపొందించుకొని పథకంపై నమ్మకం కలిగించాలి. పనుల్లో పారదర్శకత కోసం ప్రజలను భాగస్వాములు చేయాలి. పేద ప్రజల స్థితిగతులు మెరుగు పడేందుకు వాటర్‌షెడ్ పథకం దోహదపడుతుంది.

-ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ, రాజాపేట

వలసలు నివారించవచ్చు...



గ్రామాల్లో పేద ప్రజల జీవనోపాధి మెరుగు పరచడానికి ప్రభుత్వం వాటర్‌షెడ్ పథకం ప్రవేశపెట్టడం హర్షణీయం. పథకంతో బీడు భూములు సాగుకు నోచుకొని పూర్తి స్థాయిలో వలసలు నివారించవచ్చు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. పనులను పారదర్శకంగా చేపట్టేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

-జెన్నపల్లి జ్యోతి, సర్పంచ్, పాముకుంటు

కుర్రారంలో షార్ట్ ఫిల్మ్ షూటింగ్

రాజాపేట : శ్రీ రామానుంజయ స్వామి సామాజిక విప్లవంపై ప్రెగ్న ఆర్ట్ క్రియోషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని కుర్రారంలో షార్ట్ ఫిల్మ్ షూటింగ్ కొనసాగింది. ఈ సందర్భంగా షార్ట్ ఫిల్మ్ సన్నివేశాలను గ్రామంలోని ఓ ఇంట్లో, పురాతన బస్వేశ్వరాలయంలో చిత్రికరించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ డైరెక్టర్ నరేంద్రబాబు మాట్లాడుతూ కుర్రారంలోనే షార్ట్ ఫిల్మ్ షూటింగ్ ప్రారంభించామని, యాదగిరిగుట్ట ప్రాంతాల్లో మూడు రోజుల పాటు షూటింగ్ కొనసాగుతుందన్నారు. ఈ నెల 11 వరకు షార్ట్ ఫిల్మ్ పూర్తి కానుందన్నారు. రామానుంజయ స్వామి చరిత్రను నేటి తరానికి అందించడం కోసమే షార్ట్ ఫిల్మ్ రుపొదిస్తున్నామన్నారు. ఈ షార్ట్ ఫిల్మ్‌లో నటి నటులు దిపక్‌పటేల్, ప్రెమ్‌సాగర్, సోనిపటేల్, ప్రొడ్యూసర్ మోహన్‌గుప్తా, కెమెరమెన్‌గా శ్రీనివాస్, కృష్ణవేణి, రవీందర్‌రావు, దిపక్ తదితరులు ఉన్నారు.


రామానుంజయ షూటింగ్‌లోని సన్నివేశాలు

8 నుంచి మండల స్థాయి క్రికెట్ పోటీలు

మోటకొండూర్ : టీఆర్‌ఎస్వీ, టీఆర్‌ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 13వ తేదీ వరకు మండలంలోని తేర్యాలలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, టీఆర్‌ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడు బాలగాని రాజు, టీఆర్‌ఎస్ యూత్ విభాగం గ్రామశాఖ అధ్యక్షుడు కంచర్ల బాలరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు మండలంలోని ఉత్సాహవంతులైన క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 7893634248 కు సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు డిజిటలైజేషన్ విద్యపై అవగాహన

ఆలేరు రూరల్ : విద్యార్థులు ఆధునిక విద్యా విధానాలను అవగాతం చేసుకొని, ఉన్నతంగా రాణించాలని ఆలేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం చింతకింది మురళి అన్నారు. శనివారం ఆ పాఠశాలలో లిటరసీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిజిటలైజేషన్ విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠ్యాంశాలతో పాటు, విద్యార్థులు వివిధ అంశాలను చదువాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బేతి సాయికుమార్, నారోజు శ్రీప్రియ, నారోజు సుప్రియ, పటేల్ వంశీరెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్, దూడల వెంకటేశ్, మంద సోమరాజు, హరినాథ్‌రెడ్డి, పరిగెల రాములు ఉన్నారు.


విద్యార్థులకు డిజిటలైజేషన్ సర్టిఫికెట్లు అందజేసిన ఇన్‌చార్జి హెచ్‌ఎం మురళి

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

రాజాపేట : శ్రీ వెంకటేశ్వర మాలధారణ భక్తులు శనివారం రఘునాథపురం శ్రీ రామలింగేశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, స్వామి వారికి అభిషేకం చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సత్యానందగిరి స్వామి, ఆలయ చైర్మన్ కటకం జనార్ధన్, శ్రీ వెంకటేశ్వర మాలధారణ భక్తులు పాల్గొన్నారు.


రామాలయంలో పూజలు చేస్తున్న స్వాములు

గుడుంబా విక్రయదారుల బైండోవర్

రాజాపేట : గతంలో గుడుంబా విక్రయించిన 12 మందిని శనివారం తహసీల్దార్ రాంమూర్తి ఎదుట బైండోవర్ చేసినట్లు ఆలేరు ఎక్సైజ్ సీఐ మాధవరావు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాంమూర్తి మాట్లాడుతూ రఘునాథపురం చెందిన 7 గురు, పుట్టెగూడెంకు చెందిన 3గురు, బొందుగుల చెందిన ఇద్దరిని బైండోవర్ చేసినట్లు తెలిపారు.

10న మండల సర్వసభ్య సమావేశం

ఆలేరు రూరల్ : మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 10న ఉదయం 10:30 కు స్థానిక ఆలేరు మండల ప్రజాపరిషత్తు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు, ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సకాలంలో హాజరు కావాలన్నారు.

అక్రమాలను అరికట్టడానికే బయోమెట్రిక్ విధానం


రేషన్ దుకాణంలో బయోమెట్రిక్ మిషన్, ఎలక్ట్రానిక్ కాంటాలను ప్రారంభిస్తున్న తహసీల్దార్ నర్సింహ

ఆత్మకూరు(ఎం) : ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే బియ్యం, ఇతర సరుకులను రేషన్ కార్డు దారులందరికి తూకంలో మోసం లేకుండా సరుకులు అందించేందుకే బయోమెట్రిక్ మిషన్లు ప్రవేశపెట్టిందని తహసీల్దార్ జూలూరి నర్సింహ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని 3 రేషన్ దుకాణాల్లో రేషన్ డీలర్లకు ప్రభుత్వం పంపిణీ చేసిన బయోమెట్రిక్ మిషన్లు, బియ్యం తూకం చూసే ఎలక్ట్రానిక్ కాంటాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో వీఆర్వో కనకయ్య, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఏలూరి వెంకటేశం, డీలర్లు గట్టు ఇస్తారి, శివరాజయ్య, చెరుకు శోభ, శ్రీను, రాజు, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ అందివ్వడం హర్షణీయం

ఆత్మకూరు(ఎం) : రైతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా నేడు 24 గంటల కరెంట్ అందివ్వడంతో ఆత్మకూరు(ఎం) గ్రామానికి చెందిన రైతు కోల లక్ష్మయ్య ప్రభుత్వ పిలుపు మేరకు స్వచ్ఛందంగా శనివారం తన వ్యవసాయబావి వద్ద ఉన్న ఆటోమెటిక్ స్టార్టర్‌ను తొలిగించి ఆన్‌ఆఫ్ స్టార్టర్‌ను ఏర్పాడు చేసుకున్నాడు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ 24 గంటల కరెంట్ రావడంతో రాత్రి పూట బావి వద్దకు పోయే బాధ తప్పింది. సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం 24 గంటల కరెంట్ అందివ్వడం నిజంగా హర్షణీయమన్నాడు. పగటి పూట సమయం దొరికినప్పుడల్ల మోటారు పెట్టుకుంటున్నానన్నాడు. గతంలో 1 ఎకరం సాగు చేయగా నేడు కరెంట్ పూర్తిగా అందుబాటులో ఉండడంతో 3 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నానన్నాడు.


ఆత్మకూరు (ఎం) లో ఆటోమెటిక్ స్టార్టర్‌ను తొలిగిస్తున్న రైతు లక్ష్మయ్య

విహారయాత్రకు బయలుదేరిన రాజాపేట విద్యార్థులు


భద్రాది రామాలయం వద్ద విద్యార్థులు

రాజాపేట : రాజాపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భద్రాదిలోని రామాలయాన్ని దర్శించుకొని, అందమైన పాపి కొండల్లో బోటులో విహరించారు. ఈ యాత్రలో ప్రధానోపాధ్యాయులు మల్లేమాల, పీఈటీ శోభారాణి, ఉపాధ్యాయులు సుప్రియ, జ్యోతి, విజయ, జయశ్రీ, విద్యార్థులు ఉన్నారు.

పశువులకు గాలికుంట నివారణ టీకాలు

ఆత్మకూరు(ఎం) : పశు సంపదను కాపాడేందుకు ప్రభుత్వం పశు వైద్యశాల ద్వారా అందజేస్తున్న గాలికుంట నివారణ టీకాలను శనివారం మండలంలోని పారుపల్లిలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బూడిద లక్ష్మి, పశువైద్యాధికారి గిరి, రాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.


పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచ్ లక్ష్మి

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు:ప్రతి ఒక్కరు బంగారు తెలంగాణలో భాగస్వామిలో కావాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మానాయికుంట, చిన్నపడిశాల గ్రామంలో శనివారం రూ.1.50 లక్షలతో 33/11 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో 11 33/11 కేవీ విద్యుత్‌సబ్‌స్టేషన్లను విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి సహకారంతో నిర్మిస్తున్నామన్నారు. చిన్నపడిశాల గ్రామానికి ఎస్సీ కాలనీకి రూ.5లక్షలు, బీసీ కాలనీకి రూ.5లక్షలతో సీసీ రోడ్లను మంజూరు చేస్తామన్నారు. రూ.7.50 లక్షలతో రూ.7.50 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తామన్నారు. జిల్లా విద్యుత్ అధికారి పి .వెంకన్న, డీఈ బి.దుర్గారావు, ఏడీ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ జ్యోతి టీఆర్‌ఎస్ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్,ఎంపీపీ ఓర్సు లక్ష్మి , జడ్పీటీసీచింతల వరలక్ష్మి,అడ్డగూడూరు , మోత్కూర్ టీఆర్‌ఎస్‌మండలాధ్యక్షులు పొన్నాల వెంకటేశ్వర్లు, కొణతం యాకుబ్‌రెడ్డి , అడ్డగూడూరు, మోత్కూర్ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్లు తీపిరెడ్డి మేఘారెడ్డి ,కొండ సోంమల్లు , అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ చిత్తలూరి హన్మంతరావు,మానాయికుంట,గట్టుసింగారం,చిన్నపడిశాల, లక్ష్మీదేవికాల్వ సర్పంచ్‌లు కడారి సైదులు ,మంగిలిపెల్లి లక్ష్మి, దబ్బెటి నర్సయ్య,పొన్నాల చంద్రకళ,టీఆర్‌ఎస్ నాయకులు ఓర్సు పురుషోత్తం , కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి,బాలెంల విద్యాసాగర్,చెరుకు మధు,బాలెంల పరుశురాములు,జనార్ధన్,మద్ది వెంకన్న, కడారిలింగమల్లు పాల్గొన్నారు.


మానాయికుంటలో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాదరి, కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు : అనాజిపురం గ్రామంలో శనివారం రూ.1.50 కోట్లతో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకస్థాపనను ఆయన చేశారు. ఆరు రోజులుగా అందిస్తున్న నిరంతర విద్యుత్ సరఫరాపై అమలు చేస్తున్న విధానాలపై ఇతర రాష్ట్రాల విద్యుత్ నిపుణులు అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పనితీరుతో కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడటం లేదని విమర్శించారు. 24 గంటల కరెంట్ వద్దని కాంగ్రెస్ నాయకులు ధర్నాలు చేయడం విచారకరమన్నారు. అన్నాజిపురం నూతన సబ్‌స్టేషన్ వానాకాలానికి అందుబాటులోకి రానుందని తెలిపారు. అనాజిపురం, దాచారం, పొడిచేడు గ్రామాల పరిధిలోని రైతులకు నాణ్యమైన విద్యుత్ అందనుందని తెలిపారు. టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, జడ్పీటీసీ చింతల వరలక్ష్మి,మండల వైస్ ఎంపీపీ వంగాల లలిత,ట్రాన్స్‌కో ఎస్‌ఈ వెంకన్న, డీఓ దుర్గారావు, ఏడీఈ రవీందర్‌రెడ్డి, ఏఈ రవీందర్, కన్‌స్ట్రక్షన్ డీఈ ఆనందరావు, తహసీల్దార్ దశరథ్‌నాయక్ సర్పంచులు నిమ్మల వెంకటేశ్వరుల, బయ్యని పిచ్చయ్య, కడమంచి వస్తాద్,మండల రైతు సమన్వయ కమిటీ మోత్కూరు, అడ్డగూడూరు మండల కో అర్డినేటర్లు కొండ సోంమల్లు, తీపిరెడ్డి మేఘారెడ్డి,టీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు కొణతం యాకుబ్‌రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు జంగ శ్రీను, విష్ణు ,జనార్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంకర్, టీఆర్‌ఎస్‌వీ సూర్యాపేట జిల్లా కో ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, మండలాధ్యక్షుడు శ్రీకాంతచారి,రైతులు పాల్గొన్నారు.


అనాజిపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి

మత్స్యగిరిగుట్ట పై ధనుర్మాసోత్సవాలు


చైర్మన్‌కు గోదాదేవి కల్యాణోత్సవ కర పత్రాల మంగళ శాసనములను అందిస్తున్న చినజియర్ స్వామి

వలిగొండ : మండలంలోని వెంకటాపురం పరిధిలో గల మత్స్యగిరిగుట్ట పై ధనుర్మాసోత్సవాల భాగంగా నిర్వహించే గోదాదేవి కల్యాణోత్సవ మంగళ శాసనములను శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజియర్ స్వామి వారు శంషాబాద్ లోని దేవాలయంలో శనివారం మత్స్యగిరిగుట్ట చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డికి అందజేశారు. మత్స్యగిరిగుట్ట దేవాలయంలో గత నెల నుంచి ఈ నెల 14 వరకు నిర్వహించే ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదాదేవి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి తెలిపారు. కళ్యాణోత్సవ కర పత్రాల మంగళ శాసనములను చినజీయర్ స్వామి చేతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు.

వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి


ప్రచార రథాన్ని స్వాగతం పలుకుతున్న వడ్డెర సంఘం నాయకులు

రామన్నపేట :రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార రథం శనివారం రామన్నపేటకు చేరుకోవడంతో మండల వడ్డెర సంక్షేమ సంఘం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్య, వైద్య, రాజకీయ రంగాలల్లో వెనుకబడిన వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న యాదగిరి గుట్టలో జరిగే అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంజ నర్సింహ్మా, జిల్లా అధ్యక్షుడు శివరాత్రి ధానమ్మ, జిల్లా కో-కన్వీనర్ గుర్రం కుమారస్వామి, వల్లెపు ఉప్పలమ్మ, దండుగుల సమ్మయ్య, గొలుసుల ప్రసాద్, శివరాత్రి సమ్మయ్య, దండుగుల రాములు, శ్రీకాంత్, లింగస్వామి, కిష్టయ్య, ఆయిలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ టెక్నికల్ బాగ్ కన్వీనర్‌గా అజయ్‌కుమార్



చౌటుప్పల్, నమస్తేతెలంగాణ: ఏబీవీపీ చౌటుప్పల్ టెక్నికల్ బాగ్ కన్వీనర్‌గా మారగోని అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. నల్లగొండలో ఇటీవల నిర్వహించిన సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఆయనను టెక్నికల్ బాగ్ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

యాదాద్రీశుడి సన్నిధిలో భక్తుల సందడి

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకొంది. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరు వీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారిని శనివారం 20వేల మంది దర్శించుకున్నారు. ఉదయం బాలాలయంలో శ్రీవారిని అభిషేకించి అర్చనలు చేశారు. మండపంలో అష్టోత్తర పూజలు, హోమం నిర్వహించారు. బాలాలయంలో కల్యాణ మూర్తులను ఊరేగించి నిత్య కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం బాలాలయంలో స్వామి అమ్మవారలను దివ్య మనోహరంగా అలంకరించి జోడు సేవలు నిర్వహించారు. ఊరేగింపు సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వాత వర్ధనీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహానాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.


శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఐజీ శివకర్‌రెడ్డి


ఎమ్మెల్యే మంచిరెడ్డికి ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం సీఎంవో కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఐజీ శివకర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించి స్వామివారి ఆశీర్వచనం చేశారు.

ప్రపంచ ప్రఖ్యాతి గాంచేలా ఆలయ నిర్మాణం

యాదగిరిగుట్ట టౌన్: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణ పనులలో భాగంగా శనివారం సీఎంవో కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్‌చైర్మన్ కిషన్‌రావులు పరిశీలించారు. గోపురాల పనులతో పాటు రిటైనింగ్‌వాల్, ప్రధానాలయం ముందు జరుగుతున్న ఆల్వార్ పిల్లర్లు, సత్యనారాయణ వ్రత మండపం, మాడవీధులు, పెద్దగుట్టపై జరుగుతున్న కాటేజీల నిర్మాణం పనులను పరిశీలించారు. అంతకు ముందు రాయిగిరి దగ్గర చెరువు తోపాటు, రోడ్డు వెంట జరుగుతున్న పనులను పరిశీలించారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఆహ్లాదకర వాతవరణం అందించేందుకు రాయిగిరి చెరువు దగ్గర చేపట్టనున్న పలు నిర్మాణ విస్తరణ పనుల పరిశీలన అనంతరం కొండపైన హరితాహోటల్‌లో సబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌లతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలన్నారు. నిర్ణిత గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. విస్తరణ పనులలో జాప్యం వహిస్తే చర్యలు తప్పవని సబంధిత కాంట్రాక్టర్‌లను హెచ్చరించారు. త్వరగా ప్రధానాలయం పనులను పూర్తి చేసి భక్తులకు దర్శనాలు కలిపించే ప్రయత్నం చేయాలన్నారు. దేశంలోనే యాదాద్రిని అద్భుతమైన ఆలయంగా తీర్చి దిద్దడానికి సీఎం కేసీఆర్ పలు నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. దీనిలో భాగంగానే నెలలో ప్రతి బుధవారం, రెండో శనివారం విస్తరణ పనులను పరిశీలించి సీంఎం కేసీఆర్‌కు నివేధికను అందజేస్తున్నామన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచేలా యాదాద్రి ఆలయం నిర్మాణం జరుగుతుందన్నారు. వేల ఏళ్లైనా చెక్కు చెదరకుండా ఉండేలా శిల్పులు శిల్పాలను తయారు చేస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లా గురిజేపల్లి నుండి తెచ్చిన ముడి శిలలను ఆళ్లగడ్డ, ప్రకాశం జిల్లా మార్టూరు, గుంటూరు జిల్లా కమ్మవారి పాలెం, కొటప్పకొండతోపాటు యాదగిరిగుట్టలోని పాతగుట్ట, రాయిగిరిలో సుమారు 1400 మంది శిల్పులు అద్భుతమైన శిల్పకళ ఉట్టిపడేలా శిల్పాలను తయారు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎన్‌సీ రవీందర్‌రావు, స్థపతులు సుందరరాజన్, ఆనందవేలు, ఆర్ట్‌డైరెక్టర్ ఆనంద్‌సాయి, ఆలయ ఈవో ఎన్ గీతారెడ్డి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.


యాదాద్రి కొండపై జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న సీఎంవో కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు


ప్రధానాలయంనకు సంబంధించిన మ్యాపును పరిశీలిస్తున్న సీఎంవో కార్యదర్శి భూపాల్‌రెడ్డి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు

ప్రైవేట్ ఉద్యోగుల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకటేశం


నియామక పత్రం అందుకుంటున్న వెంకటేశం

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కడవేరు వెంకటేశం ఎన్నికయ్యారు. ఈమేరకు ఆయన నియామక ఉత్తర్వులను శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భవానిప్రసాద్ జారీచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భవానిప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి సాధించిన బి.రాధిక వేసిన ముగ్గు


ముగ్గుల పోటీల్లో రెండో బహుమతి సాధించిన సీహెచ్.గీత వేసిన ముగ్గు


ముగ్గుల పోటీల్లో మూడో బహుమతి సాధించిన టి.సుమలత వేసిన ముగ్గు


ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి


పోటీలు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్యశ్రీనివాస్, జిల్లా అబ్కారీ శాఖ అధికారి కృష్ణప్రియ

వర్ణశోభితం!!

పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో వైభవంగా 'నమస్తే' ముగ్గుల పోటీలు ● తరలివచ్చిన ఆడపడుచులు

హాజరైన విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ● బహుమతులు అందజేసిన ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి







భువనగిరిలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం ప్రాంగణం పూదటను తలపించింది. అందమైన రంగవల్లులతో కళకళలాడింది. 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ సౌజన్యంతో ఆలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీకి అపూర్వ స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, యువతులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగవల్లులను తీర్చిదిద్దారు. స్వచ్ఛ తెలంగాణ, భ్రూణహత్యల నివారణ, బేటీ బచావో-బేటి పడావో తదితర అంశాలపై ముగ్గులవేసి సమాజానికి సందేశాన్నిచ్చే ప్రయత్నం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అబ్కారీ శాఖ అధికారి కృష్ణప్రియ ముగ్గులు వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పోటీలను సందర్శించి ముగ్గులు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు.

–యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ

చక్కని అవకాశం...

మహిళలు తమ ప్రతిభను చేటేందుకు ఇది చక్కని వేదిక. ఇలాంటి పోటీల వల్ల స్ఫూర్తి పెరుగుతుంది. పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో పండుగను తలపించింది. ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం సంతోషంగా ఉంది.

–ముగ్గుల పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన సీహెచ్ గీత, చౌటుప్పల్

మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది...



'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది. మహిళలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. సంస్కృతి సంప్రదాయాలతో పాటు స్వచ్ఛభారత్ సందేశాన్ని తెలియజెప్పేలా ముగ్గువేశాను.

–రాధిక, భువనగిరి



ముగ్గులంటే చాలా ఇష్టం...

–ముగ్గుల పోటీల్లో తృతీయ బహుమతి పొందిన టి.సుమలత, భువనగిరి

ముగ్గులంటే చాలా ఇష్టం. ఏ పండుగ వచ్చినా ఇంటి వాకిట్లో ముగ్గులు వేస్తాను. సంక్రాంతి పండుగ సందర్భంగా 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా వేసి ముగ్గుకు బహుమతి రావడం సంతోషకరం.






బేటీ బచావో.. బేటీ పడావో... అని సందేశమిస్తున్న ముగ్గు


ఉద్యమ పత్రికపై అభిమానంతో...


చిన్నారితో కలిసి రంగవల్లులు తీర్చిదిద్దుతున్న అమ్మ


భ్రూణహత్యలు పాపమని చెప్తున్న 'సేవ్ గర్ల్‌చైల్డ్' ముగ్గు


ముగ్గుతో సెల్ఫీ..


సంక్రాంతి సంబురాలు ముందే వచ్చాయి..



ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి సాధించిన బి.రాధిక వేసిన ముగ్గు



ముగ్గుల పోటీల్లో రెండో బహుమతి సాధించిన సీహెచ్.గీత వేసిన ముగ్గు



ముగ్గుల పోటీల్లో మూడో బహుమతి సాధించిన టి.సుమలత వేసిన ముగ్గు



ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



పోటీలు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్యశ్రీనివాస్, జిల్లా అబ్కారీ శాఖ అధికారి కృష్ణప్రియ

వర్ణశోభితం!!

పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో వైభవంగా 'నమస్తే' ముగ్గుల పోటీలు • తరలివచ్చిన ఆడపడుచులు

హాజరైన విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి • బహుమతులు అందజేసిన ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి









భువనగిరిలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం ప్రాంగణం పూదటను తలపించింది. అందమైన రంగవల్లులతో కళకళలాడింది. 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ఆధ్వర్యంలో శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ సౌజన్యంతో ఆలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీకి అపూర్వ స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు, యువతులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా రంగవల్లులను తీర్చిదిద్దారు. స్వచ్ఛ తెలంగాణ, భ్రూణహత్యల నివారణ, బేటీ బచావో-బేటి పడావో తదితర అంశాలపై ముగ్గులవేసి సమాజానికి సందేశాన్నిచ్చే ప్రయత్నం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అబ్కారీ శాఖ అధికారి కృష్ణప్రియ ముగ్గులు వేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పోటీలను సందర్శించి ముగ్గులు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు.

–యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ

చక్కని అవకాశం...

మహిళలు తమ ప్రతిభను చేటేందుకు ఇది చక్కని వేదిక. ఇలాంటి పోటీల వల్ల స్ఫూర్తి పెరుగుతుంది. పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావడంతో పండుగను తలపించింది. ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను అందుకోవడం సంతోషంగా ఉంది.

–ముగ్గుల పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించిన సీహెచ్ గీత, చౌటుప్పల్

మొదటి బహుమతి రావడం ఆనందంగా ఉంది...



'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది. మహిళలను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. సంస్కృతి సంప్రదాయాలతో పాటు స్వచ్ఛభారత్ సందేశాన్ని తెలియజెప్పేలా ముగ్గువేశాను.

–రాధిక, భువనగిరి



ముగ్గులంటే చాలా ఇష్టం...

–ముగ్గుల పోటీల్లో తృతీయ బహుమతి పొందిన టి.సుమలత, భువనగిరి

ముగ్గులంటే చాలా ఇష్టం. ఏ పండుగ వచ్చినా ఇంటి వాకిట్లో ముగ్గులు వేస్తాను. సంక్రాంతి పండుగ సందర్భంగా 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా వేసి ముగ్గుకు బహుమతి రావడం సంతోషకరం.







బేటీ బచావో.. బేటీ పడావో... అని సందేశమిస్తున్న ముగ్గు



ఉద్యమ పత్రికపై అభిమానంతో...



చిన్నారితో కలిసి రంగవల్లులు తీర్చిదిద్దుతున్న అమ్మ



భ్రూణహత్యలు పాపమని చెప్తున్న 'సేవ్ గర్ల్‌చైల్డ్' ముగ్గు



ముగ్గుతో సెల్ఫీ..



సంక్రాంతి సంబురాలు ముందే వచ్చాయి..

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00	PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM	ASIAN రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM	TIVOLI టివోళి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM			ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
			మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
				ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండుర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల–సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్	ASIAN రాధిక- కాప్రా
సినీప్లానెట్ - కొంపల్లి	TIVOLI టివోళి - సికింద్రాబాద్
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్	ASIAN M CUBE - అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR పివిఆర్ -పంజాగుట్ట	

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్

Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్

శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

చౌటుప్పల్

భూసేకరణకు రైతులు సహకరించాలి



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో సూరజ్‌కుమార్

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు రైతులు సహకరించాలని ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శనివారం పంతంగి గ్రామ రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కాలువ పంతంగి మీదుగా వెళ్తుందన్నారు. కాలువకు సంబంధించి భూసేకరణ చేపడుతున్నామని తెలిపారు. రైతులు భూసేకరణకు సహకరించాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం మంచి ధర చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం యాదగిరమ్మ, యాదగిరిగౌడ్

చౌటుప్పల్ రూరల్ : ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని హెచ్‌ఎం పి.యాదగిరమ్మ అన్నారు. శనివారం పీపల్‌పహాడ్ జడ్పీహెచ్‌ఎస్‌లో సామాజికకార్యకర్త తాళ్ల యాదగిరిగౌడ్ రూపొందించిన ఆరుబయట మలవిసర్జన వద్దు అనే కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ యర్ర అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణరావు, చందా రమేశ్, హనుమంతు, బిక్కునాయక్, ఆంజనేయులు, జి.రామమలింగయ్య, నాయకులు సిల్వేరు నరేశ్ పాల్గొన్నారు.

సమాజసేవ అలవర్చుకోవాలి



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ట్రస్టు చైర్మన్ గంట శంకర్

సంస్థాన్‌నారాయణపురం: ప్రతి ఒక్కరు సమాజసేవ అలవర్చుకోవాలని ఎంపీపీ వాంకుడోతు బుజ్జీ అన్నారు. వాయిల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సీత్యతండా, రాధానగర్‌తండాలో మానవత్వం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం 50 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బచ్చునబోయిన దేవేందర్ యాదవ్,ఎంపీటీసీ ఆత్కూరి పద్మరాములు,ట్రస్టు చైర్మన్ గంటశంకర్,నాయకులు మందుగుల బాలకృష్ణ,ట్రస్టు సభ్యులు రాచకొండ రమేశ్, వృద్ధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మోత్కూరు : మండల కేంద్రంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ జి.రవీందర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణ పరిధిలోని పాతాయిగడ్డలో భువనగిరి రోడ్డు వెంట, వెంకటేశ్వరకాలనీ, వడ్డెర కాలనీ, పద్మశాలి కాలనీ, డ్రైవర్స్ కాలనీ మార్కెట్ కార్యాలయం ఏరియా, వ్యవసాయానికి రూరల్ ఫీడర్‌ను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ మరమ్మత్తులు చేయనున్నందున్న విద్యుత్‌ను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. రైతులు, వినియోగదారులు తమకు సహకరించాలని కోరారు.

పథకాల అమలులో ప్రజాప్రతినిధులదే బాధ్యత

ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వపథకాల అమలులో ప్రజాప్రతినిధులు బాధ్యతగా పనిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రూ.16 కోట్లు మోత్కూరు - రాయగిరి రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రాతిపాదనలు పంపినట్లు తెలిపారు. జూన్ చివరికి మోత్కూరు-పాటిమట్ల, మోత్కూరు- అమ్మనబోల్ డబుల్ రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.మిషన్ భగీరథ కింద మండలంలో 22 ట్యాంకులకు 17, అడ్డగూడూరు మండలంలో17 ట్యాంకులకు 9 ట్యాంకులు ప్రగతిలో ఉన్నాయన్నారు. పనులను వేగ వంతం చేయాలని సంబంధిత శాఖ ఏఈ బలరామ్, జేఐ వెంకటేశంలను ఆదేశించారు. ఎస్‌బీఎం, స్వచ్ఛభారత్ కింద ఎంపిక చేసిన గ్రామాల్లో వంద శాతం మురుగు దొడ్లు నిర్మాణం పూర్తికి కృషి చేయాలన్నారు.తహసీల్దార్ దశరథ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో 36 వేల ఎకరాల రైతుల పట్టా భూములు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. రేషన్ లబ్ధిదారులకు ఈ పాస్ ద్వారా సరుకులిచ్చే ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. నీటిపారుదల, వ్యవసాయ శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఈజీఎస్, విద్య, వైద్యాఆరోగ్యం,విద్యుత్ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఎంపీపీ లక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సహకార సంఘం చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, జడ్పీటీసీ వరలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి కృష్ణమూర్తి,ఎంపీడీవో కె.వెంకట్‌నర్సయ్య, తహసీల్దార్లు దశరథ్, జ్యోతి, ఎంఈవో మన్నె అంజయ్య, వెటర్నరీ అసిస్టెంట్ పి.అశోక్‌కుమార్, ఏఈలు దామోదర్, చెన్నకేశవరెడ్డి, రవీందర్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుత్ను ఎమ్మెల్యే

ప్రభుత్వం దళితుల సంక్షేమానికి పాటు పడుతున్నదని, సబ్సిడీపై అందిస్తున్న స్వయంఉపాధి రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు ఉమ్మడి మండల పరిధిలోని ఎస్సీ లబ్ధిదారులకు శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలోరుణాలు ఆయన అందజేశారు.మూడేండ్లలో మండలంలో రూ.3.99 కోట్లతో 215 మంది లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు అందచేసినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ. 1.20కోట్లు ఇప్పటికే కేటాయింపు చేసి 64 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. రెండోదఫాలో మరో 64 మంది లబ్ధిదారులకు గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎస్సీలకు మూడెకరాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పట్టాదారుల భూమికి మార్కెట్‌లో ఉన్న ధరలకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చొరవ తీసుకుని భూమిని సేకరించి తహసీల్దార్ కార్యాలయం అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా 9మంది లబ్ధిదారులకు



ఎస్సీ లబ్ధిదారులకు రుణాల డీడీ అందజేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

రుణాల యూనిట్ల డీడీలను అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కృష్ణమూర్తి, ఎంపీడీవో కె. వెంకట్ నర్సయ్య, తహసీల్దార్లు దశరథ్‌నాయక్, జ్యోతి, రైతు సహకార సంఘం చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ వరలక్ష్మి, సర్పంచ్‌లు పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, వస్తాద్, ఉమారాణి, కొమ్మిడి శకుంతల ఎంపీటీసీలు జంగ శ్రీను, పి విష్ణుగౌడ్, ప్రమీల, జయశ్రీ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి

ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: ప్రతి గ్రామం అభివృద్ధి చెందినపుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం తుమ్మలగూడెం గ్రామంలో బీసీ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లకు తన నిధుల నుంచి మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం టీఆర్‌ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉ ప్రభుత్వం ప్రతి పల్లె అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామానికి రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని, రైతులకు కరెంట్ సమస్య తీర్చేందుకు గ్రామ శివారులో సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామని, మత్స్యకారులకు రూ.10 లక్షలతో కమ్యూనిటీ భవనం, గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో పరిసరాలు, ఓడీఎఫ్‌పై అవగాహన కల్పిచడం టీం ఏర్పాటు చేస్తున్నదని, టీంలో ఎంపీటీసీ, సర్పంచ్, ఎస్‌ఎంసీ చైర్మన్, హెచ్‌ఎం, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగిలు కలిసి విద్య, వ్యవసాయం, వైద్యంపై పర్యవేక్షణ



సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చేస్తారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పూల రవీందర్ నిధుల నుంచి రూ.50లక్షలతో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంగుల రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ పూస బాలనర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం మల్లయ్య, నాయకులు పూస బాలకిషన్, పోషబోయిన మల్లేశ్, బుచ్చిబాబు, జెట్టి బాలమల్లయ్య, కక్కిరేని విజయ్‌కుమార్, పున్న వెంకటేశం, పెద్దగోని వెంకటేశం, ఎండీ అక్రం, పబ్బు రమేశ్, టీఆర్‌ఎస్వీ నాయకులు జెట్టి శివ, చినపాక రమేశ్, ఏటెల్లి పరమేశ్, శివ గౌడ్, అధికారి ఏఈ.కొండయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు

కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

అడ్డగూడూరు:మండలంలోని వివిధ దిన పత్రికలో పనిచేస్తున్న మండల విలేకర్లు తమకు ఇండ్ల స్థలాలకు ప్రభుత్వ భూమిని కేటాయించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో వివిధ పత్రికల విలేకర్లు పాల్గొన్నారు.

గాలికుంటు వాధిపై అవగాహన

రామన్నపేట : పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతులకు గాలి కుంటు వ్యాధిపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామంలో పాల సంఘం అధ్యక్షుడు



గేదెను పరిశీలిస్తున్న డాక్టర్ శ్రీధర్ రెడ్డి

దోమలపల్లి నర్సింహ అధ్యక్షత జరిగిన సమావేశంలో వెటర్నరీ డాక్టర్ శ్రీధర్ రెడ్డి గ్రామ రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ, టీకాలు వాడేపద్ధని వివరించారు. అనంతరం, గేదెలను, గొర్రెలను పరిశీలించారు. కార్యక్రమానికి యాదయ్య, శ్రీనివాస్‌రావు, శంకరయ్య, మల్లేశం, రక్మారెడ్డి, మధుసూధన్ రెడ్డి, మంగమ్మ, లింగస్వామి, శ్రీశైలం హాజరైయ్యారు.

కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలి

చౌటుప్పల్ రూరల్ : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి అన్నారు. శనివారం తంగడపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో హైదరాబాద్‌కు చెందిన సంకా మోహన్‌కృష్ణ సమకూర్చిన రూ.15వేల విలువైన వాటర్ స్టీల్ డబ్బాలను ఆయన పంపిణీ చేశారు. పాఠశాలకు దాతలు సహకరించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకురావాలన్నారు. హెచ్‌ఎం బి.రవీందర్, సినీహాస్యనటుడు గుండు సుదర్శన్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, సాంబశివుడు, బి.మోహన్‌రావు, సత్తయ్య, రామేశ్వరి, శ్రీరాములు, మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, మాధవి,శ్వేత, మంజుల, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.



స్టీల్‌వాటర్ డబ్బాలు పంపిణీచేస్తున్న సర్పంచ్ దయాకరాచారి

'స్వచ్ఛభారత్'లో అధికారులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు




హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాల పరిసరాలు పరిశీలిస్తున్న రామారావు

రామన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్‌లో భాగంగా మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమికోన్నత పాఠశాలను స్పెషల్ ఆఫీసర్ జె.రామారావు శనివారం పరిశీలించారు. అనంతరం, ఆయన పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు, మంచి నీటి వసతి, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో రికార్డులు, తరగతి గదులు, విద్యార్థుల అభ్యసనం, లెస్సన్‌ప్లాన్ పూర్తిస్థాయిలో ప్లానింగ్ చేయాలని ఆయన కోరారు. పాఠశాలలోని సమస్యలు కూడా నమోదు చేసుకొని పై అధికారులకు తెలియజైస్తానన్నారు. కార్యక్రమంలో వార్డెన్ రెమిడాల భిక్షం, ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, లలిత, పద్మ, విద్యారాణి, అబ్దుల్ ఖయ్యూం, అనురాధ పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ పారిశుధ్యంలో మేము సైతం అంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారు పారిశుధ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. మొక్కలకు నీళ్లు పోశారు. చెత్తను శుభ్రం చేసి మేము సైతం అంటూ ఆదర్శం అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ తుమ్మల లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్‌ను కొనియాడారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీ బండారు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీ కొత్త నగేశ్, శ్రీమతి ఆర్.మాధవి, హనీఫ్, రాంబాబు, వెంకటేశం, నర్సింహ్మారావు, జానయ్య, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN SHIVA GANGA శివగంగ-దిల్‌సుఖ్‌నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్

ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
INOX LIVE THE MOVIE BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR CINEMAS పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్
PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్

ASIAN CINEMAS M CUBE - అత్తాపూర్
MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
T² Multiplex తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
రంగ - జీడిమెట్ల
విమల్ - బాలానగర్
విష్ణు - వనస్థలిపురం

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
శ్రీదేవి - ఆర్.సి.పురం
రాజ్యలక్ష్మి - ఉప్పల్
సంతోష్ 70- అబిడ్స్
శివరంజని - ఇస్నాపూర్

అంబ - మెహదీపట్నం
ఆరాధన - తార్నాక
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
మెట్రో - బహదూర్‌పుర
శ్రీ సాయిపూజ - సూరారం

సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
SVC మహాలక్ష్మి - కొత్తపేట్
కుమార్ 70- కాచిగూడ
రుక్మిణి - పటాన్‌చెరు
లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS GLOBAL CINEMAS LLP

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్సుఖ్నగర్
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్పల్లి
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN RADHIKA రాధిక- కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్సుఖ్నగర్
ASIAN LAKSHMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్క్రాస్‌రోడ్స్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
TIVOLI EXTREME టివోలి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
అంజలి - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్పల్లి
మల్లిఖార్జున - కూకట్పల్లి
శివపార్వతి - కూకట్పల్లి
అర్జున్ - కూకట్పల్లి
విశ్వనాథ్ - కూకట్పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్సుఖ్నగర్
వెంకటాద్రి - దిల్సుఖ్నగర్
మెగా - దిల్సుఖ్నగర్
కోణార్క్ - దిల్సుఖ్నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్ఘాట్
ఇంద్ర - కర్మన్ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్పేట్
శ్రీరమణ 70 - అంబర్పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్సుఖ్నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్పల్లి
యాకుత్ మహల్ - యాకుత్పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్చెరు
రుక్మిణి - పటాన్చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

జూన్ 2 వరకు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా పరిషత్ సీఈవో హన్మానాయక్



ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ సీఈవో హనుమానాయక్

భూదాన్‌పోచంపల్లి : జూన్ 2 నాటికి ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో హన్మానాయక్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేశామన్నారు. రెండు నెలలుగా నిర్మించిన మరుగుదొడ్లకు కేంద్రం నుంచి డబ్బులు రాలేదని, దీనిపై కమిషనర్‌తో చర్చించామన్నారు. మరో పది రోజుల్లో ఈ నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సుమారు 10 కోట్లు రావాల్సి ఉందన్నారు. మూడు జిల్లాలలో యాదాద్రి భువనగిరి ముందంజలో ఉందన్నారు. ఉమ్మడిజిల్లా ప్రకారం 59 మండలాల్లో 1148 గ్రామాలుండగా.. 400 ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. జనవరి 26 వరకు మరో 400 గ్రామాలు ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు సాగుతున్నామన్నారు. మిగితా గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ రోజు నాటికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వార్షిక ప్రగతిలో ఎంపీడీవో కార్యాలయాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. తనిఖీల్లో నియోజకవర్గ అభివృద్ధి నిధులు, ఎంపీ నిధులు, జనరల్ ఫండ్, కృషియల్ బ్యాలెన్స్ నిధులపై జమా ఖర్చుల లెక్క తేల్చుతున్నామన్నారు. వీటిని జనవరి 30 నాటికి పూర్తి చేస్తామన్నారు. గ్రామ పంచాయతీల సంబంధించిన పన్ను ఇప్పటి వరకు 50 శాతం వసూలు చేశామని, మిగతాది మార్చి నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక తయారు చేశామన్నారు. మార్చి నెలాఖరు నాటికి పంచాయతీరాజ్ పరిధిలోని అన్ని ఖాళీలను భర్తీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికే ఉమ్మడిజిల్లాలో ఆరుగురు ఎంపీడీవోలను గ్రూప్ 1 ద్వారా భర్తీ చేశామన్నారు. అందులో యాదాద్రి భువగిరిలో ఇద్దరు, సూర్యాపేటలో ముగ్గురు, నల్లగొండలో ఒక్కరి చొప్పున భర్తీ చేశామన్నారు. పింఛన్లు ఇవ్వడానికి ఈ నెల 8 వరకు గడువు పెంచామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఎస్టాబ్లిష్‌మెంట్ సూపరింటెండెంట్ నిరంజన్, ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి, ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీపీ

వైద్యాధికారుల గైర్హాజరుపై ఆగ్రహం



పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న ఎంపీపీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి

బీబీనగర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక కేంద్రాన్ని శనివారం ఎంపీపీ గోళి ప్రణీతా పింగళ్‌రెడ్డి ఎంపీడీవో శ్రీవాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారులు దవాఖానకు రాకపోయినా అటెండెన్స్ రిజిష్టర్‌లో సంతకం ఉండటం ఏమిటని సిబ్బందిని ప్రశ్నించారు. దీంతో సిబ్బంది వైద్యురాలు గ్రామాలకు విజిటింగ్‌కు వెళ్లారని చెప్పడంతో విజిటింగ్ రిజిష్టర్ ఎక్కడని ప్రశ్నించారు. వైద్యాధికారి విజిటింగ్ రిజిష్టర్‌ను బీరువాలో పెట్టుకుని వెళ్లారని సిబ్బంది తెలుపడంతో ఎంపీపీ నిప్పులు చెరిగారు. ప్రభుత్వం పేదలకు వైద్యాన్ని అందించేందుకు వేల కోట్లు ఖర్చు చేస్తుంటే డాక్టర్లు, సిబ్బంది వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందన్నారు. దీనిపై త్వరలోనే పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ రవికుమార్, ఉపసర్పంచ్ అక్బర్ పాల్గొన్నారు.

నేడు ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాక

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో నిర్వహించనున్న టీఆర్‌ఎస్ మండల విస్తృతస్థాయి సమావేశానికి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరు కానున్నారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ యువన విభాగం మండల అధ్యక్షుడు సిల్వేరు బాలనర్సింహ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహన కమిటీ కన్వీనర్ పెద్దల చక్రపాణిలు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

జీవో నెం. 31ని రద్దు చేయాలని వినతి

భువనగిరి టౌన్ : జీవో నెం. 31ని రద్దు చేయాలని కోరుతూ టింబర్ సామిల్ అసోసియేషన్, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నాయకులు పట్టణంలోని రహదారి బంగ్లాలో శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ ఉపేంద్రాచారి, టింబర్ సామిల్ పట్టణ అధ్యక్షుడు వాసం నర్సింగ్‌రావులు మాట్లాడుతూ వేపకర్ర, తుమ్మకర్ర, మామిడికర్ర, రాగి, మర్రి, దుర్శనం కర్రలను పట్టా భూముల్లో కొట్టవద్దంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 31తో టింబర్, సామిల్ వృత్తిపై ఆధారపడ్డ, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలు ఉపాధి కోల్పోతారని చెప్పారు. వెంటనే జీవోను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గుమ్ముల నారాయణ, జె.ఉమాశంకర్, ఎం.డి.అలీం, కటకమోజు ప్రతాప్‌చారి, వలబోజు రఘుపతి, కూరెళ్ల సుదర్శన్, చెన్నో బ్రహ్మచారి, వడ్లకొండ ఆనంద్ చారి, పి.నర్సింహ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



బాధితులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్

వలిగొండ: మండల కేంద్రానికి చెందిన పోలేపాక రమేశ్, మల్లెపల్లికి చెందిన బుంగమట్ల సత్తయ్య ఇటీవల మృతి చెందారు. పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందించిన ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థికసహాయాన్ని సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్ శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిరుపేద కుటుంబాలను అండగా ఉంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాల్‌గౌడ్, టీఆర్‌ఎస్ నాయకులు ఐటిపాముల సత్యనారాయణ, పబ్బు స్వామి, కొక్కల సత్తయ్య, ఎల్లంకి నాగరాజు, బుంగమట్ల సుధాకర్, రఘుపతి, గూడూరి జంగారెడ్డి, కొండెయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి పాల్గొన్నారు.

పాడిరైతులు వైద్యుల సలహాలు పాటించాలి



టీకా వేస్తున్న మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్

భువనగిరిరూరల్ : పాడిరైతులు పశువైద్యుల సలహాలను పాటించాలని కూనూరు సర్పంచ్ అబ్బగాని వెంకట్‌గౌడ్ అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆ గ్రామంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాడి దిగుబడులను పెంపొందించుకొని రైతుల ఆర్థికంగా ఎదుగాలంటే వైద్యుల సూచనలను అనుసరించాలన్నారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి పాడిరైతు కాలానుగుణ వ్యాధులు సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశువులకు సంవత్సరానికి ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. ప్రతి 20 రోజులకొకసారి దూడలకు నట్టల నివారణ మందులను వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కానూరి నిర్మల, జూనియర్ పశువైద్యాధికారి శ్రీనివాస్, పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం చైర్మన్ పాశం మంకయ్య, గొర్రెల కాపరుల సంఘం చైర్మన్ వడి నాగరాజు, పశువైద్య సిబ్బంది రమేశ్, సురేశ్, వెంకటేశం, దిలీప్, గణేశ్ గ్రామస్థులు లింగం, రోషయ్య, కుమార్, మల్లేశం, శంకర్, బాలనర్సింహ, కనకయ్య, అంజయ్య పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కలెక్టర్ అనితారామచంద్రన్



క్లాత్‌తో తయారు చేసిన బ్యాగ్‌లను ప్రారంభిస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

భువనగిరిరూరల్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సైన్ వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన పర్యావరణానికి హాని కలుగని బ్యాగ్‌లను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రోజురోజుకూ పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించుటకు ప్రజలు క్లాత్‌తో తయారు చేసిన బ్యాగ్‌ల వాడకాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ సంచుల వాడకంతో పర్యావరణ ముప్పు పొంచి ఉందన్నారు. కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు ఎంవీ భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్, ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేశ్, నాయకులు జిట్టా భాస్కర్ రెడ్డి, చిలుకమారి గణేశ్‌మాదిగ, శ్రీనివాస్, చింతల సాయిబాబా, మల్లారెడ్డి, సత్తిరెడ్డి తదితరులున్నారు.

ఆకట్టుకుంటున్న ఆరోగ్య చిన్నారి పోటీలు



పోటీలో ప్రతిభ కనబర్చిన చిన్నారి తల్లికి ఆట వస్తువు అందిస్తున్న ఆరోగ్య సిబ్బంది

వలిగొండ: చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో మాతృ సంరక్షణ కూడా ఒక భాగమని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుడు నాశబోయిన నర్సింహ అన్నారు. శనివారం మండలంలోని మొగిలిపాక, ఎం.తుర్కపల్లి గ్రామాల్లో ఆరోగ్య చిన్నారి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన తల్లులకు పిల్లల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు ఆట వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొగిలిపాక శ్రీలతారమేశ్, వైద్య ఉద్యోగులు శోభారాణి, జానకిరాములు, సత్తయ్య, అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, చైతన్య, సరిత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన చౌటుప్పల్ ఏసీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్ జాదవ్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌ను చౌటుప్పల్ ఏసీపీ రమేశ్ జాదవ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సర ఉన్నతాధికారుల తనిఖీలు ఉన్నందున పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌ను తీర్చిదిద్దే క్రమంలో దీనిని సందర్శించామన్నారు. పోలీస్‌స్టేషన్‌లోని ఫైల్స్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తున్నట్లు తెలిపారు. రౌడీషీట్, అనుమానితుల రికార్డులు పరిశీలించడం, పోలీస్‌స్టేషన్ ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 వరకు ఈ తనిఖీ ఉండవచ్చునన్నారు. ఇప్పటికే మండల పరిధిలోని 700 మందికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో యువకులకు హెల్మెంట్లు పంపిణీ చేశామని త్వరలో లైసెన్స్ మేళాను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన వెంట ఎస్సై రాఘవేందర్‌గౌడ్ సిబ్బంది ఉన్నారు.



సీజ్ చేసిన వాహనాలను పరిశీలిస్తున్న ఏసీపీ

సిద్ధగురువుల మార్గం అనుసరనీయం



పల్లకీసేవలో నిర్వహిస్తున్న రమణానందమహర్షి

భువనగిరి రూరల్ : సిద్ధగురువుల మార్గం అనుసరనీయమని సిద్ధగురువు రమణానందమహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో నిర్వహిస్తున్న శిరిడీసాయి శతాబ్ది ఉత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం బాబా పల్లకీసేవను కనుల పండువగా నిర్వహించారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు




విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న జహంగీర్, వెంకటేశ్

తుర్కపల్లి : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆ సంఘం మండల కన్వీనర్ పోతరాజు జహంగీర్ బహూమతులను అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేశ్ గౌడ్, నాయకులు కొక్కొండ లింగయ్య, యండి.మజీద్, సాయితేజ, కలమ్మ, సిల్వేరు దుర్గయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

రంగవల్లులు



ముగ్గును పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



కన్సులేషన్ బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ : నమస్తే తెలంగాణ దినపత్రిక తెలంగాణ ఉద్యమదివిటీ.. నాడు తెలంగాణ ఉద్యమాన్ని ఊరూవాడలో మార్మోగేందుకు అక్షరాలను బుల్లెట్ తూటాల మాదిరిగా సంధించగా.. నేడు బంగారు తెలంగాణ సాధనకు జరుగుతున్న కార్యాచరణలో మమేకమవుతున్నదని పలువురు వక్తలు అన్నారు. నమస్తే తెలంగాణ దినపత్రిక, శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ సౌజన్యంతో పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వరాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన రంగవల్లుల సంబురం అంబరాన్నంటింది. ఈ సందర్భంగా మహిళలు, యువతులు సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా, స్వచ్ఛ తెలంగాణ, భ్రూణహత్యల నివారణ, బేటి బచావో, బేటి పడావో అంటూ స్ఫూర్తినిచ్చేలా వేసిన ముగ్గులు అందర్ని ఆకట్టుకున్నాయి. ఆడబిడ్డలు అందంగా తీర్చిదిద్దిన ముత్యాల ముగ్గులతో అవని వర్ణశోభితమైంది. రంగు రంగుల సింగారంతో పూదోటలను తలపించింది. పచ్చలకట్ట సోమేశ్వరాలయం ప్రాంగణమంతా పదుల సంఖ్యలో తరలివచ్చిన మహిళలు రంగవల్లులను ఆవిష్కరించారు. ఉదయం మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అబ్కారీ శాఖ అధికారి కృష్ణప్రియలు ముగ్గుల పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రదానోత్సవంలో కార్యక్రమంలో భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి పాల్గొని ముగ్గులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగంటేనే రంగవల్లులని చెప్పారు. మహిళలు తమలోని కళను ముగ్గుల రూపంలో ప్రతిభించారన్నారు. ప్రతి ముగ్గులోనూ ఒక సందేశం ఉట్టిపడటం అభినందనీయమన్నారు. పాశ్చాత్య ధోరణితో సంస్కృతి, సంప్రదాయాలు మరుగున పడుతున్నాయన్న వాదన తప్పని చెప్పిన ఆయన కొత్త తరం సంస్కృతి, సంప్రదాయాలను ఆస్వాదిస్తోందని తెలిపారు. అందుకు దేవాలయాలు యువతీ, యువకులతో కిటకిటలాడటమే నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల ఉద్యమ గొంతుక నమస్తే తెలంగాణ దినపత్రిక అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమ వ్యాప్తి కోసం ఇంటింటికీ, డాక్టర్ల వద్దకు వెళ్లి నమస్తే తెలంగాణ దినపత్రికను అందజేసిన రోజులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ముగ్గుల పోటీలతో పాటు చిన్నారులు, యువతీ, యువకుల కోసం నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్‌ను సైతం నిర్వహించాలని ఆకాంక్షించారు. భువనగిరి శాసనసభ్యుడు పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాదాయాలకు ప్రతీక ముగ్గులని చెప్పారు. తాను చిన్నవాడిగా ఉన్నప్పుడు ఆడపడుచులు ఇంటిముందు వాకిళ్లలో పెద్ద పెద్ద రథం ముగ్గు వేస్తూ అటుగా వెళ్లే వారిని తొక్కవద్దంటూ హెచ్చరించిన రోజులను గుర్తు చేసుకున్నారు. పోటీతత్వంతో పోటీల్లో పాల్గొనాలన్న ఆయన గెలుపోటములను సహజంగా తీసుకోవాలని, పాల్గొనడమే ముఖ్యమన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారిని బహుమతులను ప్రదానం చేశారు. మొదటి బహుమతి డి.రాధిక, రెండో బహుమతి సి.హెచ్.గీత, మూడో బహుమతి సుమలత అందుకున్నారు. కన్సోలేషన్ బహుమతులను కె.స్వప్న, డి.సుమలత, వి.మౌనిక, కె.గాయత్రి, పి.సునీత, వి.శశికళ, పి.అన్నపూర్ణ, ఎన్.అనూష, ఎస్.ధనలక్ష్మి, శ్రీలత అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతీ, యువకులకు బహుమతులను అందజేయడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. నమస్తే తెలంగాణ జిల్లా ప్రతినిధి గొట్టిపర్తి భాస్కర్, జిల్లా డెస్క్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమాన్ని ప్రభావితం చేయడం కోసం ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ తదితర కవిసమ్మేళనాలు నిర్వహిస్తే నేడు బంగారు తెలంగాణ సాధన కోసం ప్రజలను మమేకం చేయడం కోసం బాధ్యతలను భుజాలపై వేసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజల గొంతుకగా మారిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేయడంలో క్రియాశీల పాత్ర పోషిస్తోందన్నారు. భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతులు నాయక్, వైస్‌చైర్మన్ బర్రె మహాలక్ష్మీరమేశ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, శెట్టి బాలయ్య యాదవ్, వంగాల వెంకన్నగౌడ్, ఏఎంసీ వైస్‌చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, కౌన్సిలర్ పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల రమేశ్, సభ్యులు పాలకుర్తి వేణుమాధవ్, కంచనపల్లి సుజాత నర్సింగ్‌రావు, గౌళికార్ కిషన్‌జీ, కుమార్‌గౌడ్, టీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గోమారి సుధాకర్‌రెడ్డి, నక్కల చిరంజీవి యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ కంకల కిష్టయ్య, నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, మహేందర్‌రెడ్డి, సుబ్బూరు బీరుమల్లయ్య, చిందం మల్లికార్జున్, టప్పు, వల్లపు ప్రవీణ్‌కుమార్‌యాదవ్, నమస్తే తెలంగాణ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి రత్న బాలరాజు, నమస్తే తెలంగాణ జర్నలిస్టులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నమస్తే తెలంగాణ యాదాద్రిభువనగిరి డెస్క్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

మహిళల్లో ఉద్యమ స్ఫూర్తిని నిప్పింది రంగవల్లులే..

ముగ్గుల పోటీలను తిలకించిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఉద్యమ సమయంలో మహిళల్లో తెలంగాణ కాంక్షను నింపింది రంగవల్లులేనని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. నమస్తే తెలంగాణ దినపత్రిక, పచ్చలకట్ట సోమేశ్వరాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో నిర్వహించిన ముగ్గుల పోటీల నిర్వహణను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా ముగ్గు వేసిన ఆమె మాట్లాడుతూ మహిళలకు, ముగ్గులకు విడదీయలేని సంబంధం ఉందన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు, యువతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆమె గెలుపొటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిభింబించేలా ముగ్గులు వేయాలన్నారు.

ప్రతి ముగ్గులోనూ సందేశం..

మహిళలు, యువతులు వేసిన ప్రతి ముగ్గులోనూ సందేశం ఉండటం గమనార్హం. కొందరు ఒకవైపు సంక్రాంతి వైభవాన్ని తెలిపే ముగ్గులేయగా, మరికొందరు స్వచ్ఛభారత్, ఆలేరుకు చెందిన కె.స్వప్న భ్రూణహత్యలు, బేటి పడావో, బేటి బచావో అంటూ వేసిన ముగ్గులు చూసిన వారిలోనూ స్ఫూర్తిని నింపాయి. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వర్ణిస్తూ భువనగిరికి చెందిన రాధిక వేసిన ముగ్గు ప్రతి ఒక్కరిని కదిలించింది. పదిహేను చుక్కలు రెండు వరుస వచ్చేవరకు వేసిన ముగ్గు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన అనేక పథకాలను ఆమె తెలియజేస్తూ ముగ్గును వేయడం ప్రజాప్రతినిధులు, ప్రజలను ఆలోచింపజేసింది. మరోవైపు పండుగ వైభవాన్ని కూడా చాటింది. మిషన్ భగీరథ, కల్యాణలక్ష్మి, స్వచ్ఛభారత్‌ను తెలియజేస్తూ తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా వేయాల్సిన అవసరాన్ని తన ముగ్గులో తెలియపర్చింది. కేసీఆర్ పాలనలో చేనేత వైభవాన్ని చాటి చెప్పింది. మరొక్కసారి తెలంగాణ అమరవీరులను గుర్తు చేసుకున్నది. విశ్వవ్యాప్తమైన బంగారు బతుకమ్మ వైభవాన్ని వివరించింది. అంతేకాకుండా పరిసరాల పరిశుభ్రత అవసరాన్ని కూడా తెలియపర్చడంతో న్యాయనిర్ణేతలు రాధిక రంగవల్లికి ప్రథమ బహుమతిని ఖరారు చేశారు.

విశేష ప్రశంసగా బహుమతిని అందుకున్న ఆలేరుకు చెందిన కె.స్వప్న అల్లిన రంగు రంగుల పూదోటలో బేటి బచావో... సేవ్ గర్ల్ చైల్డ్ అంటూ బాలికలను రక్షించాల్సిన అవసరాన్ని తెలియపర్చింది. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌లు స్వప్న వేసిన రంగవల్లిని ఆసక్తిగా పరిశీలించి స్వప్నను ప్రత్యేకంగా అభినందించారు. సృష్టికి మూలమైన స్త్రీని గౌరవించడంతో పాటు అమ్మగా ఆరాధించడం తదితర విషయాలను స్వప్న తన రంగవల్లులతో అలంరించింది. ఆలేరుకు చెందిన స్వప్న అనేక బహుమతులను గతంలో గెలుచుకున్న విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు.



ఎంపీ 'బూర'ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, నమస్తే తెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొట్టిపర్తి భాస్కర్‌గౌడ్, డెస్క్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రామకృష్ణ



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి సన్మానం..